
**అధ్యక్షులు**
**థామస్ ఎస్. మాన్‌సన్ చేత**



# "ఆయన లేచియున్నాడు"—ఒక ప్రవక్త యొక్క సాక్ష్యము

నజరేయుడైన యేసు మరణము నుండి లేచెను అన్నది "క్రైస్తవ ప్రపంచము యొక్క శంఖారావపు పిలుపు," అని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ ప్రకటించారు. "పునరుత్థానము యొక్క వాస్తవము సమస్త జ్ఞానమునకు మించిన సమాధానమును ఇచ్చును" (ఫిలిప్పీయులకు 4:7 చూడుము).[1]

క్రింది రచనాభాగాలలో, అధ్యక్షులు మాన్‌సన్ రక్షకుని పునరుత్థానము కొరకు కృతజ్ఞతను మరియు తన సాక్ష్యమును పంచుకొన్నారు మరియు కుమారుడు మరణమును జయించాడు కనుక భూమిమీదకు వచ్చిన తండ్రి యొక్క బిడ్డలందరు తిరిగి జీవిస్తారని ప్రకటించారు.

## మర్త్యత్వము దాటి జీవితము

"గెత్సేమనేలో క్రీస్తు మన కొరకు చేసిన దాని యొక్క పూర్తి అంతర్భావమును మనలో ఏ ఒక్కరు ఊహించలేరని నేను నమ్ముచున్నాను, కాని మన తరపున ఆయన ప్రాయశ్చిత్తః త్యాగము కొరకు నా జీవితములో ప్రతి దినము కొరకు నేను కృతజ్ఞత కలిగియున్నాను.

"చివరి క్షణములో, ఆయన వెను తిరిగియుండవచ్చు. కాని ఆయనలా చేయలేదు. ఆయన సమస్త విషయాలను రక్షించులాగున అన్ని విషయాలను దాటారు. ఆవిధంగా చేయుటలో, ఆయన ఈ మర్త్య ఉనికిని మించి జీవితాన్ని ఆయన మనకిచ్చారు. ఆదాము యొక్క పతనము నుండి ఆయన మనలను దిద్దుబాటు చేసెను.

"నా ఆత్మ యొక్క లోతులకు, నేనాయనకు కృతజ్ఞత కలిగియున్నాను. ఎలా జీవించాలో ఆయన మనకు బోధించారు. ఎలా చనిపోవాలో ఆయన మనకు బోధించారు. ఆయన మన రక్షణను భద్రపరిచారు."[2]

## మరణపు అంధకారమును తరిమివేయుట

"గొప్ప బాధ మరియు వ్యాధి వంటి కొన్ని పరిస్థితులలో, మరణము కనికరముగల దూతగా వచ్చును. కాని ఎక్కువ భాగము, దాని గురించి మనము మానవ సంతోషమునకు శత్రువుగా అనుకుంటాము.

"బయల్పరచబడిన సత్యము యొక్క వెలుగు ద్వారా మరణపు అంధకారము ఎప్పటికి తరిమివేయబడగలదు. 'పునరుత్థానమును, జీవమును నేనే," అని బోధకుడు అన్నారు. 'నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును; బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు.

"సమాధిని మించి జీవితము యొక్క మరణపు అంధకారము—ఈ అభయము—అవును, పరిశుద్ధ నిర్ధారణ కూడ, రక్షకుడు తన శిష్యులకు అభయమిచ్చినప్పుడు ఆయన వాగ్దానమిచ్చిన శాంతిని అందించును: "శాంతి మీ కనుగ్రహించి వెళ్ళుచున్నాను, నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీకనుగ్రహించుటలేదు; మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి.'"[3]

## ఆయన ఇక్కడ లేడు

"మన రక్షకుడు మరలా జీవించారు. మానవ చరిత్రలో సంభవించిన సంఘటనలన్నిటిలో మిక్కిలి మహిమకరమైన,

ఓదార్పునిచ్చు, మరియు అభయమిచ్చునది—మరణముపై విజయము. గెత్సేమనే మరియు కల్వరి యొక్క బాధ మరియు వేదన తుడిచివేయబడినవి. మానవాళి యొక్క రక్షణ భద్రపరచబడింది. ఆదాము యొక్క పతనము దిద్దబడింది.

'ఒక నరుడు చనిపోయిన యెడల, అతడు తిరిగి జీవిస్తాడా?' అను యోబు ప్రశ్నకు జవాబు,"ఆ మొదటి ఈస్టరు ఉదయమున ఖాళీ సమాధి. నా స్వరము యొక్క ధ్వని విను వారందరికి, ఒక నరుడు చనిపోయిన యెడల, అతడు తిరిగి జీవిస్తాడని, నేను ప్రకటిస్తున్నాను. మనమెరుగుదుము, ఏలయనగా మనము బయల్పరచబడిన సత్యము యొక్క వెలుగును కలిగియున్నాము. . . .

"నా ప్రియమైన సహోదర, సహోదరిలారా, మన లోతైన విచారముగల గడియలో, ఆ ఈస్టరు ఉదయమున దూత యొక్క మాటలనుండి లోతైన శాంతిని మనము పొందగలము: 'ఆయన ఇక్కడ లేడు: ఆయన లేచియున్నాడు.'"[4]

### అందరూ తిరిగి జీవిస్తారు

"మనము నవ్వుతాము, మనము ఏడుస్తాము, మనము పనిచేస్తాము, మనము ఆడతాము, మనము ప్రేమిస్తాము, మనము జీవిస్తాము. మరియు తరువాత మనము చనిపోతాము. . . .

"ఒక మనుష్యుడు మరియు ఆయన మిషను, నజరేయుడైన యేసు కూడ లేని యెడల, మనము మృతులమై నిలిచియుండేవారము. . . .

"నా పూర్ణ హృదయము మరియు నా ఆత్మ యొక్క ఉద్వేగముతో, ఒక ప్రత్యేక సాక్షిగా సాక్ష్యమందు నా స్వరమును పెకెత్తి, దేవుడు జీవిస్తున్నాడని ప్రకటిస్తున్నాను. యేసు ఆయన కుమారుడు, శరీరమందు తండ్రి యొక్క అద్వితీయ కుమారుడు. ఆయన మన విమోచకుడు; తండ్రితో ఆయన మన మధ్యవర్తి. మన పాపముల కొరకు ప్రాయశ్చిత్తఃము చేయుటకు సిలువపై మరణించినది ఆయనే. ఆయన పునరుత్థానము యొక్క ప్రథమ ఫలమాయెను. ఆయన చనిపోయనందువలన, అందరు తిరిగి జీవిస్తారు."[5]

### వ్యక్తిగత సాక్ష్యము

"మరణము జయించబడిందని, సమాధిపై విజయము గెలిచిందని నా వ్యక్తిగత సాక్ష్యమును నేను ప్రకటిస్తున్నాను. వాటిని నెరవేర్చిన ఆయన చేత పరిశుద్ధపరచబడిన మాటలు అందరికి వాస్తమైన జ్ఞానమగును గాక. వాటిని జ్ఞాపకముంచుకొనుము. వాటిని పోషించుము. వాటిని గౌరవించుము. ఆయన లేచియున్నాడు."[6]

**వివరణలు**

1. "ఆయన లేచియున్నాడు," లియహోనా, ఏప్రిల్. 2003, 7.
2. "విభజన వద్ద," లియహోనా, మే 2011, 114.
3. "ఇప్పుడే సమయము, లియహోనా, జన. 2002, 68; యోహాను 11:25–26; 14:27 కూడ చూడుము.
4. "ఆయన లేచియున్నాడు," లియహోనా, మే 2010, 89, 90; యోబు 14:14; మత్తయి 28:6 కూడ చూడుము.
5. "నా విమోచకుడు జీవిస్తున్నాడని నేనెరుగుదును!" లియహోనా, మే 2007, 24, 25.
6. లియహోనా, ఏప్రి. 2003, 7.

### ఈ సందేశము నుండి బోధనలు

అధ్యక్షులు మాన్‌సన్ సందేశము నుండి వ్యాఖ్యలను పంచుకొన్న తరువాత, ఈస్టరు యొక్క నిజమైన అర్థమును గూర్చి ఆయన వహించు సాక్ష్యమును గమనించుము. కుటుంబ సభ్యులను క్రింది ప్రశ్నలను మీరు అడగవచ్చును: "నేడు ఈ సత్యములను గూర్చి జీవించుచున్న ప్రవక్త సాక్ష్యమిచ్చుట మీకు ఏ అర్థమును కలిగియున్నది? మీ జీవితములో వాటిని మీరేలా అన్వయించుకొనగలరు?" మీ సాక్ష్యమును చేర్చుటకు ఆలోచించుము.

## యువత

# నేను ఆయనను మరలా చూస్తాను

**మోర్గన్ వెబక్కి చేత**

పిల్లలమైన మాలో ప్రతిఒక్కరిని నాన్న ప్రత్యేకంగా భావించునట్లు చేసారు. ఆయన మమ్మల్ని ప్రేమించారు మరియు సునాయసంగా క్షమించేవారు. మాలో ప్రతిఒక్కరు సంతోషంగా ఉన్నారని నిశ్చయపరచుటకు ఆయన తన శాయశక్తులా చేసారు, మరియు మాకు ఉత్తమమైన దానిని ఆయన కోరుచున్నారని ఆయన స్పష్టపరిచారు. నేను ఆయనను చాలా ప్రేమించాను.

నేను ఆరవ తరగతిలో ఉండగా, మా నాన్న కారు ప్రమాదములో చనిపోయారు. నా కుటుంబము మరియు నేను పూర్తిగా నాశనమయ్యాము. మా కుటుంబములో పెద్ద వెలితి కలిగింది. నేను ఆధారపడింది, నాకేవైనా సమస్యలున్నట్లయితే నేను వెళ్ళేది నాన్న వద్దకే. సహాయము కోరటానికి బదులుగా, నేను కోపము మరియు బాధ ఉంచుకొన్నాను. చివరికి అది దేవుని యొక్క పొరపాటని నేను నిర్ణయించుకొన్నాను. నేను లేఖనములను చదువుట మరియు ప్రార్థనలు చేయుట మానేసాను. అమ్మ నన్ను వెళ్ళాలని కోరింది కనుక మాత్రమే నేను సంఘానికి వెళ్ళాను. నా పరలోక తండ్రి నుండి దూరముగా ఉండటానికి నేను ప్రయత్నించాను.

తరువాత నేను మొదటిసారిగా యువతుల శిబిరానికి వెళ్ళాను. క్రొత్త స్నేహితులను కలుసుకోవటం నాకిష్టమైంది, కాని నేనింకా నా లేఖనములను చదవలేదు. చివరి రాత్రి, మాకు సాక్ష్యపు సమావేశము జరిగింది. చాలా కాలముగా నేను భావించని దానిని నేను అనుభూతి చెందాను: ఆత్మ. పైకిలేచి వారి సాక్ష్యములను చెప్పిన బాలికలను నేను మెచ్చుకున్నాను, కాని నేను కూర్చోనియున్నాను ఎందుకునగా నాకు ఒకటి లేదని అనుకున్నాను. హఠాత్తుగా, నేను లేవాలని భావించాను. ఏమి చెప్పాలా అని ఆశ్చర్యపోతూ నేను నా నోరు తెరిచాను. అందుచేత నేను యువతుల శిబిరము కొరకు సంతోషిస్తున్నానని చెప్పాను. తరువాత యేసు క్రీస్తు నా కొరకు చనిపోయారని మరియు నా పరలోక తండ్రి నన్ను ప్రేమిస్తున్నారని మరియు సంఘము నిజమైనదని నాకై నేను చెప్పుట కనుగొన్నాను.

అసాధారణమైన శాంతితో నేను నింపబడ్డాను. ఈ అనుభవమునకు ధన్యవాదములు, రక్షకుని ప్రాయశ్చిత్తఃము మరియు పునరుత్థానము వలన నేను మా నాన్నను తిరిగి చూస్తానని నేనెరుగుదునని నేను చెప్పగలను.

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. Translation of *First Presidency Message, April 2012*. యొక్క అనువాదము, Telugu. 10364 421

# ప్రేమ, కావలికాయు, మరియు బలపరచు

ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.

**విశ్వాసము, కుటుంబము, ఉపశమనము**

రక్షకుని వలె, దర్శించు బోధకులు ఒకని తరువాత ఒకరికి పరిచర్య చేస్తారు (3 నీఫై 11:15 చూడుము). మన సహోదరీలు ఇలా చెప్పగలిగినప్పుడు దర్శించు బోధకులుగా మనము విజయవంతమయ్యామని మనమెరుగుదుము: (1) నా దర్శించు బోధకులు నేను ఆత్మీయంగా ఎదగటానికి సహాయపడతారు; (2) నా దర్శించు బోధకులు నేను, నా కుటుంబము గురించి లోతుగా శ్రద్ధ తీసుకుంటారు; మరియు (3) నాకు సమస్యలున్న యెడల, అడగబడకుండా నా దర్శించు బోధకులు చర్య తీసుకుంటారని నేనెరుగుదును.[1]

దర్శించు బోధకులుగా మనము ఒక సహోదరిని ఎలా ప్రేమించగలము, కావలికాయగలము, మరియు బలపరచగలము? *నా రాజ్యములో కుమార్తెలు*లో 7 అధ్యాయములో కనుగొనబడిన తొమ్మిది సూచనలు క్రిందున్నవి: వారి సహోదరీలకు పరిచర్య చేయుటకు దర్శించు బోధకులకు సహాయపడుటకు *చరిత్ర మరియు ఉపశమన సమాజము యొక్క కార్యము*:

- ఆమె, ఆమె కుటుంబము కొరకు ప్రతీరోజు ప్రార్థించుము.
- ఆమె, ఆమె కుటుంబమును తెలుసుకొనుటకు ప్రేరేపణ వెదకుము.
- ఆమె ఎలా ఉన్నదో తెలుసుకొనుటకు, ఆమెను ఓదార్చి బలపరచుటకు క్రమముగా ఆమెను దర్శించుము.
- దర్శించుట, ఫోను పిలుపులు, ఉత్తరాలు, ఈ-మెయిల్, వాక్య సందేశాలు, మరియు సాధారణమైన దయగల చర్యల ద్వారా తరచుగా సంప్రదించుము.
- సంఘ సమావేశాలందు ఆమెను పలుకరించుము.
- ఆమెకు అత్యవసర పరిస్థితి, వ్యాధి, లేక ఇతర తక్షణ అవసరము కలిగినప్పుడు ఆమెకు సహాయపడుము.
- లేఖనాలు మరియు దర్శించి బోధించు సందేశముల నుండి సువార్తను ఆమెకు బోధించుము.
- ఒక మంచి మాదిరిని ఏర్పరచుట ద్వారా ఆమెను ప్రేరేపించుము.
- వారి సేవ, సహోదరి యొక్క ఆత్మీయ మరియు భౌతిక శ్రేయస్సు గురించి ఒక ఉపశమన సమాజ నాయకురాలికి తెలియజేయుము.

### *మన చరిత్ర నుండి*

"ప్రేమించుటకు, పోషించుటకు, మరియు సేవ చేయుటకు—జోసఫ్ స్మిత్ బోధించినట్లుగా, 'దేవుడు (మన) గుండెలలో నాటిన సానుభూతుల ప్రకారము పనిచేయుటకు దర్శించి బోధించు బోధన ప్రపంచవ్యాప్త కడవరి దిన పరిశుద్ధ స్త్రీలకు ఒక వాహనముగా అయినది.[2]

ఇటీవల విధవరాలుగా మారిన ఒక సహోదరి తన దర్శించి బోధకుల గురించి ఇలా చెప్పింది: "వారు విన్నారు. వారు నన్ను ఓదార్చారు. వారు నాతోపాటు ఏడ్చారు. వారు నన్ను హత్తుకున్నారు. . . . . ఆ మొదటి కొన్ని నెలల ఒంటరితనము యొక్క లోతైన నిరాశ మరియు నిస్పృహ నుండి బయటకు వచ్చుటకు (వారు) నాకు సహాయపడ్డారు."[3]

భౌతిక పనులతో సహాయపడుట కూడ పరిచర్య యొక్క ఒక రూపము. 1856 అక్టోబరు సర్వసభ్య సమావేశమందు, అధ్యక్షులు బ్రిగమ్ యంగ్ చేతి బండి అగ్రగాములు 270–370 మైళ్ళ దూరములో (435–595 కిమీ) ఒంటరిగా విడువబడ్డారని ప్రకటించారు. వారిని విడిపించుటకు మరియు "మనము భౌతికమైనవని పిలుచు విషయాలను ఖచ్చితంగా చేయుటకు" సాల్ట్‌లేక్ సిటీలోని కడవరి దిన పరిశుద్ధులను ఆయన పిలిచారు.[4]

టాబార్నికిల్‌లో అక్కడే స్త్రీలు తమ వెచ్చని లోదుస్తులను మరియు స్టాకింగులను తీసివేసి చలికి గడ్డకట్టుచున్న అగ్రగాములకు పంపుటకు బండ్లలోనికి వాటిని పోగుచేసారని లూసీ మిసర్వ్ స్మిత్ వ్రాసారు. తరువాత చివరకు కొన్ని సామాన్లతో వచ్చు వారి కొరకు పరుపులను మరియు దుస్తులను వారు సేకరించారు. చేతిబండ్ల కంపెనీలు వచ్చినప్పుడు, నగరములో ఒక భవనము "వారి కొరకు సామాగ్రితో నింపబడింది."[5]

**వివరణలు**

1. జూలీ బి. బెక్, "ఉపశమన సమాజము గురించి నా మనుమరాళ్ళు (మరియు మనుమలు) గ్రహించాలని నేనాశించేది ఏమిటి," లియహోనా, నవ. 2011, 113.
2. *నా రాజ్యములో కుమార్తెలు: చరిత్ర మరియు ఉపశమన సమాజము యొక్క కార్యము(2011), 112.*
3. *నా రాజ్యములో కుమార్తెలు, 119–20.*
4. బ్రిగమ్ యంగ్, "ప్రసంగములు," డిసర్ట్ న్యూస్, అక్టో. 15, 1856, 252.
5. *నా రాజ్యములో కుమార్తెలు, 36–37* చూడుము.

### *లేఖనముల నుండి*

లూకా 10:38–39; 3 నీఫై 11:23–26; 27:21

## *నేనేమి చేయగలను?*

1. నా సహోదరీలకు అవసరమైన దానిని నేనేలా తెలుసుకొనగలను?
2. నేను వారి గురించి లోతుగా శ్రద్ధ తీసుకొనుచున్నానని నా సహోదరీలు ఎలా తెలుసుకుంటారు?

అదనపు సమాచారము కొరకు, www.reliefsociety.lds.org వెళ్ళుము.

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11.

Translation of *Visiting Teaching Message, April 2012* యొక్క అనువాదము. Telugu. 10364 421